APTEL /25/A2860

# E వార్త NEWS

# సీమ వార్త
తెలుగు దినపత్రిక

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 189 | పేజీలు : 4 | బుధవారం 15 ఏప్రిల్ 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-

**విలేకరులు కావలెను**

సీమ వార్త తెలుగు దినపత్రిక ఏపీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల వారీగా బ్యూరో ఇన్చార్జులు స్టాఫ్ రిపోర్టర్లు ఆర్సి ఇన్చార్జిలు వెంటనే కావలెను అర్హత కనీసం డిగ్రీ అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

వివరాలకు సంప్రదించండి
చీఫ్ ఎడిటర్ బీరె ఈశ్వరయ్య
9490860881



## బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ

- బీజేపీ తొలి సీఎంగా రికార్డ్
- బిహార్‌లో బీజేపీ శాసనసభా పక్ష నేతగా ఎంపికైన సమ్రాట్ చౌధరీ
- నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు
- బుధవారం లోక్‌భవన్‌లో సీఎంగా బాధ్యతలు చేపట్టనున్నట్లుగా సమాచారం.

### 45 లక్షల మందికి క్వాంటం..
# ఏఐ నైపుణ్యాల్లో శిక్షణ

- దేశంలో తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీల ఆవిష్కరణ
- 1 ఎస్,1క్యూ క్వాంటం టెస్ట్‌బెడ్‌లను జాతికి అంకితం చేసిన సీఎం చంద్రబాబు
- క్వాంటం టెక్నాలజీకి అమరావతిని లాంచ్ పాడ్‌గా మారుస్తాం
- ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 1ఎస్ ఓపెన్ యాక్సెస్ క్వాంటం ఫెసిలీటీ, మేథాటవర్స్‌లో 1 క్యూ పేరిట మరో క్వాంటం సిస్టం ఏర్పాటు



**అమరావతి**

ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్‌లో ఓ సరికొత్త టెక్ అధ్యాయం ప్రారంభమైంది. దేశంలోనే తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీ ఆవిష్కతమైంది. అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ, గన్నవరంలోని మేధా టవర్స్ వద్ద ఏర్పాటు చేసిన 1 ఎస్, 1 క్యూ క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జాతికి అంకితం చేశారు. క్వాంటం టెక్నాలజీకి అమరావతిని లాంచ్ పాడ్‌గా మారుస్తామని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీలను ప్రారంభించిన అనంతరం క్వాంటం రంగ నిపుణులు, శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విద్యార్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు - మిగతా3లో



## ఈ ఏడాది వర్షాలు తక్కువే!

- నైరుతి రుతుపవనాలపై ఎల్‌నినో ప్రతికూల ప్రభావం
- ఈ ఏడాది సాధారణం కంటే తక్కువగా వర్షాలు పడుతాయని ఐఎండీ అంచనా
- సాధారణ సగటులో 92 శాతం వర్షపాతం నమోదుకావచ్చని వెల్లడి
- ఎల్‌నినో వల్ల వర్షాలపై ప్రతికూల ప్రభావం ఉంటుందని అంచనా

**అమరావతి**

దేశవ్యాప్తంగా ఈ ఏడాది నైరుతి రుతుపవనాల వర్షపాతం జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. దీర్ఘకాలిక వర్షపాత అంచనాల ప్రకారం ఈ సీజన్‌లో వర్షపాతం సాధారణ సగటులో 92 శాతంగా ఉండవచ్చని పేర్కొంది. దీనికి అదనంగా లోటుగా 5 శాతం మార్పు ఉండవచ్చని తెలిపింది. ఐఎండీ అంచనాల ప్రకారం వర్షపాత - మిగతా3లో



## ఛత్తీస్‌గఢ్ పవర్‌ప్లాంట్‌లో బాయిలర్ పేలుడు..

- 10 మంది మృతి.. 40 మందికి గాయాలు
- ప్రమాద స్థలంలో శిథిలాల కింద మరికొందరు కార్మికులు చిక్కుకుని ఉన్నట్లు అనుమానం
- ఈ ఘటనపై దిగ్భ్రాంత్రి వ్యక్తం చేసిన ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయ్

### రాజ్యాంగాన్ని బీజేపీ, ఆరెస్సెస్
## ఆలోచనలు ధ్వంసం చేస్తున్నాయి

- కాషాయ పార్టీ ఓట్ల దొంగతనానికి పాల్పడుతోంది
- బీజేపీ ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తోంది
- బంగాల్‌లో బీజేపీ ఓటు చోరీ చేసేందుకు మమతా ప్రభుత్వమే అవకాశం ఇచ్చింది
- రాహుల్ గాంధీ ఆరోపణలు



### కుంభమేళా తరహాలో
# గోదావరి పుష్కరాలు



**దిశానిర్దేశం చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**

**వివరాలు వెల్లడించిన పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్**

**అమరావతి**

2027లో వచ్చే గోదావరి పుష్కరాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు. త్వరలోనే రాజమహేంద్రవరంలో కూటమి నాయకులతో గోదావరి పుష్కరాలపై సమీక్షా సమావేశం నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. నిడదవోలు నియోజకవర్గంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి శాఖ ద్వారా జరుగుతున్న అభివద్ధి పనుల వివరాలను ఆరా తీసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. వివరాలను మంత్రి దుర్గేష్ వెల్లడించారు. మంగళగిరిలోని ఉపముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వివిధ అంశాలపై చర్చించారని, - మిగతా3లో



## 850కి లోక్‌సభ స్థానాలు

- డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు
- మహిళా రిజర్వేషన్ల అమలుకు కేంద్రం సిద్ధం
- దేశంలోని చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు
- 2011 జనాభా లెక్కల ప్రకారమే లోక్‌సభ సీట్ల పెంచాలని బిల్లులో ప్రతిపాదించిన కేంద్రం
- ఈనెల 16న లోక్‌సభలో ప్రవేశపెట్టనున్న కేంద్రం


## తారెత్తిస్తున్న ఎండలు, వడగాడ్పులు



- నేడు 42-44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం
- రాష్ట్రంలో మరింత ప్రభావం చూపనున్న ఎండలు, వడగాడ్పులు
- నేడు కోస్తా, రాయలసీమలో 42-44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం
- ఎండ తీవ్రత, ఉక్కపోతపై ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్న అధికారులు

**అమరావతి**

రాష్ట్రంలో వేసవి కాలం మొదలు కావడంతో రోజురోజుకీ ఎండలు, వడగాడ్పులు పెరిగిపోతున్నాయి. ఉదయం 10 గంటలు దాటిందంటే చాలు ప్రజల ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు హడలిపోతున్నారు. ఎండ తీవ్రత, వడగాల్పులు, ఉక్కపోత పట్ల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ఎండ తీవ్రత మరింత ప్రభావం చూపనుందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేసింది. కడప జిల్లాలోని ఒంటిమిట్టలో ఈ రోజు - మిగతా3లో



## ఆర్టికల్ 370 రద్దు తర్వాత పూర్తిగా అమల్లోకి రాజ్యాంగం

- డెహ్రాడూన్ పర్యటనలో ప్రధాని మోదీ
- దిల్లీ, డెహ్రాడూన్ ఎకనామిక్ కారిడార్ ప్రారంభం
- చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమల్లో జాప్యం జరగడానికి వీల్లేదు
- ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేసిన తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలించింది
- హరిద్వార్‌లో జరగనున్న కుంభమేళా సందర్భంగా ఉత్తరాఖండ్‌ను శుభ్రంగా ఉంచాలని పిలుపు

### నారీ శక్తి వందన్ బిల్లుకు అందరూ
# మద్దతివ్వాలి

- రాజకీయ పార్టీల సీఎం లేఖ
- నారీ శక్తి వందన్ అధినియం మహిళా సాధికారతకు, దేశ ఉన్నతికి దోహదపడుతుందన్న చంద్రబాబు
- ప్రభుత్వం, పరిపాలన, చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరగాలి
- మహిళా రిజర్వేషన్లపై అంతా ఒకే స్వరం వినిపించాలి



**అమరావతి**

మహిళా శక్తికి చట్టబద్ధ గౌరవం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు తన వంతు చొరవ తీసుకున్నారు. 'నారీ శక్తి వందన్ అధినియం' బిల్లుకు దేశవ్యాప్తంగా ఏకగ్రీవ మద్దతు కూడగట్టాలని రాష్ట్రంలోని అన్ని పార్టీలకు లేఖలు రాశారు. ప్రభుత్వం, పరిపాలన, చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరిగినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమన్నారు. చారిత్రాత్మక ఘట్టంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 2029 ఎన్నికల నుంచే మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ అమలు చేసేలా తీసుకువస్తున్న 'నారీ శక్తి వందన్' చట్ట సవరణ బిల్లుకు మద్దతు పలకాలని లేఖలో కోరారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు నారీ శక్తి వందన్ అధినియంకు పార్లమెంట్‌లో మద్దతివ్వాలని రాజకీయ పార్టీల అధ్యక్షులు, రాష్ట్రంలోని రాజ్యసభ, లోక్‌సభ ఎంపీలకు సీఎం చంద్రబాబు లేఖ రాశారు. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్, ఏపీసీసీ - మిగతా3లో

సీమ వార్త
తెలుగు దినపత్రిక

## అంబేద్కర్ ఆశయాలు...
# సమాజ అభివృద్ధికి పునాదులు వేశాయి.

... ఎరుకుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో... ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

.... పాల్గొన్న ఎస్సీ ఎస్టీ మానిటింగ్ కమిటీ జిల్లా మెంబర్ ఉమాశంకర్, సంఘం జిల్లా అధ్యక్షులు చలపతి.

గోరంట్ల ఏప్రిల్ 14 సీమ వార్త.

గోరంట్ల పట్టణ కేంద్రంలో ఎరుకల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు మొదట భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు అంబేద్కర్ అమర్ రహే అంబేద్కర్ ఆశయాలు కొనసాగిద్దాం. జై భీమ్ అంటూ నినాదాలు చేశారు. ఈ నేపథ్యంలోఎరుకల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్టి ఎస్సి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమాశంకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి జరుపుకోవడం ఎంతో సంతోషకరమని ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని ముఖ్యంగా



యువత అంబేద్కర్ ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు, అంతేకాకుండా భారతదేశంలో నివసించి ప్రతి ఒక్క పౌరునికి అంబేద్కర్ ఓటు అనే ఆయుధం అందించిన దాని విలువ ఏంటో మనకు తెలియజెప్పడం జరిగిందన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన మేధా సంపత్తితో వయోజనులందరికీ ఓటు హక్కును కల్పించడం ఒక గొప్ప విషయమని ఆయన తెలిపారుఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా ఎస్టి ఎస్సి విజిలెన్స్



మానిటరింగ్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమా శంకర్ జిల్లా అధ్యక్షులు చలపతి జిల్లా ఉపాధ్యక్షులు, గంగాధర్ టౌన్ ప్రెసిడెంట్ సాకే నరసింహులు, టౌన్ వైస్ ప్రెసిడెంట్ కులయప్ప,వర్ణప్ప, రమణప్ప, టీచర్ నాగరాజు, శ్రీనివాసులు, వై జి గంగాధర్, ఎస్ గంగాధర్, మూర్తి , అశ్వర్ తప్ప ,తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

లేపాక్షి సీమ వార్త ఏప్రిల్ 14 :

హిందూపురం శాసన సభ్యులుపద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు మంగళవారం లేపాక్షిలో మండల అధ్యక్షులు, మండల నాయకుల సమక్షంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు అభిలాష్ మాట్లాడుతూ 18 91లో జన్మించిన డాక్ట ర్ అంబేద్కర్ ఎన్నో సామాజిక, ఆర్థిక అడ్డంకులను అధిగ మించారని, డాక్టర్ అంబేద్కర్ తన జీవి తమంతా అణగారిన వర్గాల అభ్యున్నతికి అంకితం చేశారని, ముసాయిదా కమిటీ ఛైర్మన్‌గా, ఆయన భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో, ప్రాథమిక హక్కులకు హామీ ఇవ్వడంలో ప్రజాస్వామ్యానికి పునాది వేయడంలో కీలక పాత్ర పోషించా రన్నారు. భారతదేశపు మొదటి న్యాయశాఖ మంత్రిగా



ఆయన చేసిన సేవలు చట్టా లకు అతీతమైనవి, ఆయన లింగ సమా నత్వం, కార్మిక సంస్క రణలు, అందరికీ విద్య కోసం వాదించా రన్నారు. 1990లో దేశానికి ఆయన చేసిన అపారమైన సేవకు గుర్తింపుగా భారతదేశపు అత్యు న్నత పౌర పురస్కా రమైన భారతరత్నను ప్రదానం చేశారన్నా రు. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియా డారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈ తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆనంద్ కుమార్,మారుతీ ప్రసాద్, వీరాశేకార్, మండల ప్రధాన కార్యదర్శి శంకర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వెంకటలక్ష్మి, సహకార బ్యాంకు చెర్మన్ నరసిం హాప్ప, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు నరసింహా మూర్తి, మహిళా అధ్యక్షులు నాగవేణి, బీసీ సెల్ మండల అధ్యక్షులు మంజు నాథ్, వీరశేఖర్, చంద్రశేఖర్, కోడిపల్లి నాగరాజు, లక్ష్మీనారాయణ రెడ్డి,అంగడి అంజి ,షేక్షవాలి ,తిప్పారెడ్డి,ప్రభాకరెడ్డి, మంజునాథ్, సతీష్, నరప్ప, నరసింహాప్ప, రమేష్, హరీష్, రఫిక్, అప్సర్, నూర్, రామాంజి, మూర్తి, నాగరాజు తదిత రులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 136 వ జయంతి వేడుకలు

సోమందేపల్లి ఏప్రిల్ 14 సీమ వార్త

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్-ఇన్స్పెక్టర్ సుధాకర్ యాదవ్ స్టేషన్ సిబ్బంది డాక్టర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ భారతదేశానికి సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ మరియు సోదరభావం అనే విలువలను అందించిన మహోనీయుడని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో సమానత్వం మరియు న్యాయం నెలకొల్పడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. స్టేషన్ సిబ్బంది కూడా అంబేద్కర్ ఆలోచనలు, సిద్ధాంతాలు ప్రస్తుత సమాజానికి ఎంత ముఖ్యమో తెలియజేశారు.

ఈ కార్యక్రమం ద్వారా అంబేద్కర్ గారి ఆదర్శాలను మరింతగా ప్రజల్లో వ్యాప్తి చేయాలని అధికారులు పేర్కొన్నారు.

**-- తెదేపా కార్యాలయం లో జయంతి వేడుకలు**

రాజ్యాంగం రచించి యావత్ భారతావని కి స్వేచ్ఛ, స్వాతంత్రం అందించిన గొప్ప నాయకుడు



అంబేద్కరన్నారు. దండోరా, తెదేపా నాయకులు, మంగళవారం సోమందేపల్లిలోని తెదేపా పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ 136 వ జయంతిని ఘనంగా జరిపారు. అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ వెంకటేష్,మాజీ ఎంపీటీసీ కిష్టప్ప,మండల తెదేపా ఉపాధ్యక్షులు ఆకుల రమణ, రామాంజి, సజ్జరాయుడు తదితరులు పాల్గొన్నారు.

**-- సిపిఎం పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు**

మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ 136 వ జయంతి కార్యక్రమం మండల




కార్యదర్శి మాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్య ,సిపిఎం పార్టీ సభ్యులు కొండా వెంకటేశులు, మాజీ వార్డ్ మెంబర్ బోయ వెంకటేష్, నాగ భూషణ , రవి, ఈడుగ రామకృష్ణ , చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి నేసే నాగరాజు, కమిటీ సభ్యులు సుధాకర్ , కుమ్మర కిష్టప్ప,కుమ్మర సంజీవప్ప , భాషా,రంగప్ప, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన డిపో మేనేజర్ కు ఘనంగా సన్మానం

మడకశిర ఏప్రిల్ 14 సీమ వార్త

గతంలో పట్టణంలోని ఆర్టీసీ డిపో మేనేజర్ రంగ భాష్యం విజయవాడ పట్టణంలో ఉన్న ఉయ్యూరు డిపోకు బదిలీ కావటం జరిగింది. డిపో మేనేజర్ కి మంగళవారం వీడ్కోలు పలుకుతూ, పూలమాలతో, శాలవ లతో సన్మానం చేశారు. ఆయన డిపో అభివృద్ధికి చేసిన కృషిని, పీటీడీ ఉద్యోగులకు తన కుటుంబ సభ్యుల మాదిరిగా ఆదరించినందుకు ఆయనకు ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజినల్ సభ్యులు టైగర్ సిద్ధ గంగప్ప మాట్లాడుతూ సమాజానికి మంచి చేసినవారు చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోతారని కొనియాడారు. డిపో అధ్యక్షులు జిఎండి రఫీక్ మాట్లాడుతూ నవభారత రాజ్యాంగ నిర్మాత గౌరవనీయులు శ్రీ.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి143 జయంతి సందర్భంగా ఆయన చేసిన త్యాగం వలన భారతదేశంలో ప్రజలు అందరూ స్వేచ్ఛ పొందుతున్నారని తెలియజేస్తూ, మనకంటూ ఒక రాజ్యాంగం ఉండాలని దేశ విదేశాలు తిరిగి ప్రక్షాళన చేసి భారతదేశానికి ఒక రాజ్యాంగాన్ని చించిన మహనీయులని కొనియాడారు. ఓటు హక్కు ద్వారా మనకు మనము రాజ్యాన్ని ఏర్పరచుకొని మనమే సొంతంగా పరిపాలన చేసుకునే విధంగా ఓటు హక్కును తీసుకొచ్చిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో నేషనల్ మజ్దూర్ యూనియన్ డిపో కార్యదర్శి కరియప్ప , ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఈ నారాయణస్వామి నాయక్, తిమ్మరాజు, శివకుమార్, కేటి స్వామి గ్యారేజ్ సెక్రెటరీ, జి మహిపాల్, దా లి నరసింహప్ప, రామయ్య, ,



నరసింహారెడ్డి, గోపాల్, ఏ.రాము , రంగప్ప డిసి, టి ఐ 3 హనుమంతు రాయ, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున నాయుడు, సెక్యూరిటీ సిబ్బంది సదాశివ, రాజేష్, గ్యారేజ్ అధికారులు ప్రసాద్ ఎంసీ, డోర్ సూపర్వైజర్ రియాజ్, గ్యారేజ్ సభ్యులు గంగరాజు, మహేష్, బాబు , నాయక్ అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

టి సుండుపల్లె ఏప్రిల్ 14 సీమ వార్త

డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల టీడీపీ అధ్యక్షుడు చప్పిడి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి అని అన్నారు. అలాగే జగజ్జీవన్ రామ్, జ్యోతిరావు పూలే సేవలను గుర్తు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్, పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, ఎంఆర్‌పీఎస్, మాలమహానాడు ప్రతినిధులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.




## అక్కడ రక్తం చిందించాడని...
## రెడ్ క్రాస్ ఇక్కడ రక్తదానం.

... వీర జవాన్ మురళి నాయక్ మొదటి వర్ధంతినాడు... రెడ్ క్రాఫ్ట్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం.

.... హాజరై ప్రారంభించిన... జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, సొసైటీ చైర్మన్ జీఎం సురేష్.




గోరంట్ల ఏప్రిల్ 14 సీమ వార్త.



ఆపరేషన్ సింధూరం భారత్ పాక్ యుద్ధంలో అమరుడైన రక్తం చిందించి వీర మరణం పొందిన జవాన్ అగ్నవీర్ మురళి నాయక్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన చిగురు ఏర్పాటు చేశారు. జిల్లా చైర్మన్ శ్రీ గోరంట్ల మోహన్ రావ్ సురేష్ ఆధ్వర్యంలో గోరంట్ల మండలంలోని కల్లి తాండా లో మంగళవారం మురళి నాయక్ స్వగృహం వద్ద బ్లడ్ క్యాంప్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీ శ్యాం ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో మురళి నాయక్ చితపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భక్తవస్థలం, సెక్రెటరీ విశ్వనాథ్ మరియు బీజేపీ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, బొట్టు సీన,కటేపల్లి నరేష్,షబ్బీర్ మరియు నిమ్మల విద్యాధరిణి , రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో... వైసిపి నాయకులు.

గోరంట్ల ఏప్రిల్ 14 సీమ వార్త.



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, జిల్లా అధికార ప్రతినిధి మేదర్ శంకర, ఓబుల్ కుమార్, కొంగల రమణ, సుధాకర్, గణేష్, శభరీష్, అరుణ్ కుమార్, చంటి, నరసింహ,విజయకుమార్, నరసింహులు తదితరులు అంబేద్కర్ విగ్రహానికి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఇక్కడ అంబేద్కర్ కు నివాళులు...
## అక్కడ వీర జవాన్ కు జోహార్లు.

... టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు.

గోరంట్ల ఏప్రిల్ 14 సీమ వార్త:





రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి అర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో పట్టణంలో ని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ నేపథ్యంలో మండలంలోని కల్లితాండలో వీరజవాన్ మురళి నాయక్‌లి మొదటి వర్ధంతి సందర్భంగా మురళి నాయక్ ఘాట్ ను సందర్శించి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో నిమ్మల విద్యా ధరణి, సుబ్బారెడ్డి, నాగే నాయక్, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, జనసేన మండల అధ్యక్షులు సంతోష్ కుమార్, జనసేన జిల్లా కార్యదర్శి సురేష్, వృషభ దేవుడు,గిరిధర్ గౌడ్, రవీంద్ర నాయక్, నబి రసూల్, చింతా భాస్కర్ రెడ్డి, బొట్టు శ్రీనివాసులు, జయరాం, మాజీ డీలర్ రమేష్, నాగమణి, గాజుల రమేష్, తిరుపాల్, తాగు తోట వెంకటేష్, డీలర్ శంకర, రమణ, చిలమత్తూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ అంబేద్కర్ సీపీఐ నాయకులు ఘన నివాళి

లేపాక్షి సీమ వార్త ఏప్రిల్ 14 :



లేపాక్షి మండల సిపిఐ నాయకులు మంగళ వారం ఘనంగా బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహిం చడం జరిగింది. అందులో భాగంగా మండల కార్యదర్శి గౌతమ్ కుమార్ మాట్లాడుతూ ఎంతోమంది బడుగు బలహీన వర్గాలకు అండగా అభ్యున్నతికి అండగా ఉన్నారని, ముసాయిదా చైర్మన్గా భారత రాజ్యాంగాన్ని రూపొందించారని మాట్లాడడం జరి గింది. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు టి. శివప్ప, నారాయ ణరెడ్డి, మండల సహాయ కార్యదర్శి వెంకటేశ, రాము,, అంజనప్ప సిపిఐ నాయకులు తది తరులు పాల్గొన్నారు.


# రారెత్తిస్తున్న ఎండలు, వడగాడ్పులు

-మొదటిపేజీ తరువాయి

45 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైందని, 262 మండలాల్లో 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదు అయినట్లు విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు వెల్లడించారు. రేపు రాయలసీమ, కోస్తా జిల్లాల్లో 42-44 డిగ్రీల మధ్య గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యేందుకు అవకాశం ఉందని తెలిపారు. అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా 46 మండలాల్లో తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉన్నట్లు తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలో 4 మండలాలు, విజయనగరం జిల్లాలో 19, పార్వతీపురం మన్యం జిల్లాలో 14, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 1, పోలవరం జిల్లాలో 4, అనకాపల్లి జిల్లాలో 2, కాకినాడ జిల్లాలో 1, తూర్పుగోదావరి జిల్లాలో 1 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 73 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని తెలిపారు.

### ఈ జాగ్రత్తలు తప్పనిసరి


వడగాడ్పుల తరుణంలో ఎండలో బయటకు వెళ్లేప్పుడు తలకి టోపి పెట్టుకోవాలని, తెలుపురంగు కాటన్ వస్త్రాలను ధరించాలని అధికారులు చెప్తున్నారు. కళ్ల రక్షణ కోసం సన్ గ్లాసెస్ ఉపయోగించాలని, చెవుల్లోకి వేడిగాలి వెళ్లకుండా జాగ్రత్త పడాలని, గుండె సంబంధిత వ్యాధులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగరాదని అదే విధంగా నిమ్మకాయ నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని సూచిస్తున్నారు.



నగరాల్లో పగటిపూట ప్రయాణించేవారు టోపీలు, మాస్కులు, మహిళలైతే ముఖానికి వస్త్రాలు రక్షణగా ధరిస్తున్నారు. ఇక విద్యార్థులు, ఉద్యోగులు, కూలీలు ఎండలోనే ప్రయాణిస్తున్నారు. కొందరు వేసవి నుంచి ఉపశమనం కోసం చలివేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. కొందరు కొబ్బరి బోండాలు, శీతల పానీయాల బళ్ల వద్దకు చేరుతున్నారు. భూతాపంతో ఎండలు ఎక్కువగా ఉండే విజయవాడ వంటి ప్రాంతంలో అధిక ఉష్ణోగ్రతలు నగర వాసుల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. వడదెబ్బ వల్ల నమోదైన కేసులు: ఎండలు, వడగాడ్పుల వల్ల వడదెబ్బలు తగిలే ప్రమాదం లేకపోలేదు. రాష్ట్రంలో 2023లో 833, 2024లో 4,444, 2025లో 5,154 చొప్పున వడదెబ్బ కేసులు నమోదయ్యాయి. 2025లో అత్యధికంగా ఏలూరు జిల్లాలో 1,284, కృష్ణా జిల్లాలో 1,214, విశాఖలో 1,089, కడపలో 325, పల్నాడు జిల్లాలో 268 చొప్పున వడదెబ్బ కేసుల నమోదయ్యాయి.

# మంత్రులపై చంద్రబాబు ఆగ్రహం
# కేబినెట్ మార్పు చేర్పుల సమీకరణాలు


**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులపై ప్రదర్శిస్తున్న అసహనం కేవలం పరిపాలనాపరమైన కోపమే కాకుండా, రాబోయే భారీ రాజకీయ మార్పులకు సంకేతంగా కనిపిస్తున్నాయన్న అభిప్రాయం వినిపిస్తోంది. ముఖ్యంగా ఇటీవలి కేబినెట్ సమావేశంలో కేబినెట్ అజెండా మీడియాకు లీక్ అవ్వడంపై ఆయన స్పందించిన తీరు, మంత్రుల పనితీరుపై ఆయన ఇస్తున్న రేటింగ్స్.. త్వరలోనే ఏపీ మంత్రివర్గంలో మార్పుచేర్పులు ఉండబోతున్నాయనే అంచనాలను బలపరుస్తున్నాయి సచివాలయంలో జరిగిన కేబినెట్ భేటీలో, అజెండాలోని కీలక అంశాలు అధికారికంగా వెల్లడించక ముందే మీడియాలో రావడంపై చంద్రబాబు తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన దివంగత ఎన్టీఆర్ హయాంలో జరిగిన ఒక సంఘటనను గుర్తుచేశారు. బడ్జెట్ వివరాలు లీక్ అయినందుకు ఎన్టీఆర్ మొత్తం మంత్రివర్గాన్నే రద్దు చేసిన ఉదంతాన్ని ప్రస్తావిస్తూ.. గోప్యత పాటించలేని మంత్రులు ఉంటే ఎంత, లేకపోతే ఎంత అని నిలదీశారు. ఇది మంత్రులకు ఇచ్చిన ఆఖరి హెచ్చరికగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు కావస్తోంది . సాధారణంగా చంద్రబాబు తన గత అనుభవాల దృష్ట్యా, ప్రభుత్వం సగం కాలం పూర్తి చేసుకునే సమయానికి మంత్రుల పనితీరుపై ఒక సమగ్ర నివేదిక సిద్ధం చేస్తారు. ప్రస్తుతం మంత్రుల గ్రాఫ్, ప్రజల్లో వారి ఇమేజ్, శాఖలపై పట్టు వంటి అంశాలను ఆయన నిశితంగా గమనిస్తున్నారు. ఎవరైతే ఆశించిన స్థాయిలో పని చేయడం లేదో, వారిని తప్పించి కొత్త రక్తానికి అవకాశం ఇవ్వాలనే ఆలోచనలో ఆయన ఉన్నట్లు తెలుస్తోంది. రాబోయే మూడు నాలుగు నెలల్లో ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలను సెమీఫైనల్స్‌గా భావిస్తున్న బాబు, పార్టీని క్షేత్రస్థాయిలో పటిష్టం చేసేందుకు సమర్థులైన నేతలకు



మంత్రి పదవులు ఇవ్వాలని భావిస్తున్నారు. కేబినెట్ అజెండాను కూడా ముందస్తుగా చదువుకోకుండా వస్తున్న మంత్రులపై ఆయన అసంతృప్తిగా ఉన్నారు. ఎన్నికల సమయానికి ప్రజల్లో మంచి మైలేజ్ ఉన్న నేతలతో కూడిన కొత్త టీమ్ ను రంగంలోకి దించే అవకాశం ఉంది. అజెండా కాపీలు ఎవరు లీక్ చేస్తున్నారో, ఏ మంత్రులు మీడియా ప్రతినిధులతో అతిగా సాన్నిహిత్యం నెరుపుతున్నారో తనకు తెలుసని చంద్రబాబు సంకేతాలిచ్చారు. ఇది మంత్రులలో ఒక రకమైన భయాన్ని కల్పించింది. కేవలం లీకులే కాకుండా, శాఖా పరమైన నిర్ణయాల్లో జాప్యం, కేంద్ర పథకాల అమలులో నిర్లక్ష్యం వంటివి కూడా బాబు అసహనానికి కారణమయ్యాయి. ఈసారి మంత్రివర్గ మార్పుల్లో నారా లోకేష్ మార్క్, అలాగే కూటమి ధర్మం ప్రకారం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సూచనలు కూడా కీలకం కానున్నాయి. యువ నేతలకు ప్రాధాన్యత పెంచడం, సామాజిక సమీకరణాలను సమతుల్యం చేయడం ముఖ్యంగా ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో వంటి అంశాల ఆధారంగా కొత్త మంత్రుల ఎంపిక ఉండవచ్చు. పనితీరు బాలేని సీనియర్లను పార్టీ బాధ్యతలకు పరిమితం చేసి, చురుకైన వారిని కేబినెట్‌లోకి తీసుకునే అవకాశం మెండుగా ఉంది. చంద్రబాబు సీరియస్ లుక్ వెనుక ఒక పెద్ద క్లీనింగ్ ప్రాసెస్ దాగి ఉందని అర్థమవుతోంది. పరిపాలనలో క్రమశిక్షణ తప్పితే ఎంతటి వారినైనా తప్పిస్తాననే సందేశాన్ని ఆయన బలంగా పంపారు. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేలోపే లేదా రెండేళ్ల పాలన ముగిసిన వెంటనే ఏపీ కేబినెట్‌లో భారీ మార్పులు జరగడం దాదాపు ఖాయమని చెప్పవచ్చు.

# ఏపీలో కొత్తగా మరో 30 ఇండస్ట్రియల్ క్లస్టర్లు

**కడప :** ఏపీ ప్రభుత్వం మూడు ఇండస్ట్రియల్ కారిడార్ల వెంట కొత్తగా మరో 30 ఇండస్ట్రియల్ క్లస్టర్లను ఏర్పాటు చేయాలని ప్లాన్ చేసింది. గతంలో 20 కస్టర్లు ఏర్పాటు చేయగా.. వాటికి తోడు మరో 30 కలిపి మొత్తం 50 రానున్నాయి. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం ప్రతిపాదనల్ని కేంద్రానికి కూడా పంపింది. ఇప్పటికే ఆయా జిల్లాల్లో భూముల్ని కూడా గుర్తించారు అధికారులు. ఆంధ్రప్రదేశ్ మీదుగా కేంద్రం మూడు ఇండస్ట్రియల్ కారిడార్లను అభివృద్ధి చేస్తోంది. విశాఖపట్నం-చెన్నై, చెన్నై-బెంగళూరు, హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్లు ఉన్నాయి. విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ మొదటి దశ పనులు ముగింపు దశకు చేరాయి. చెన్నై-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ పరిధిలో తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో నోడ్‌లను ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. హైదరాబద్-బెంగళూరు కారిడార్ పరిధిలోని అనంతపురం, కర్నూలు జిల్లాలో పారిశ్రామిక నోడ్‌లను అభివృద్ధి చేస్తోంది. ఇప్పటికే ఈ మూడు కారిడార్ల వెంట 20 ఇండస్ట్రియల్ కస్టర్లను ప్రభుత్వం అభివృద్ధం చేసింది. వీటితో పాటుగా మరో 30 క్లస్టర్లను అభివృద్ధి చేయాలని టార్గెట్ పెట్టుకుంది. ఈ మూడు ఇండస్ట్రియల్ కారిడార్ల వెంట 30 ఇండస్ట్రియల్ కస్లర్టలను అభివృద్ధి చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న 20 క్లస్టర్లకు ఈ 30 కలిపితే 50 క్లస్టర్లు అందుబాటులోకి వస్తాయని చెబుతున్నారు. కొత్తగా తెరపైకి తీసుకొచ్చిన ఈ 30 క్లస్టర్ల కోసం అధికారులు దాదాపు 1.31 లక్షల ఎకరాల భూమిని కూడా గుర్తించినట్లు తెలుస్తోంది. ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన క్లస్టర్లు.. శ్రీకాకుళం జిల్లాలో 2, విశాఖపట్నం జిల్లాలో 4, కృష్ణాలో 1, గుంటూరు జిల్లాలో 1, నెల్లూరు జిల్లాలో 3, తిరుపతి జిల్లాలో 5, చిత్తూరు జిల్లాలో 4, అనంతపురం జిల్లాలో 3, శ్రీసత్యసాయి జిల్లాలో 1, కడప జిల్లాలో 3, కర్నూలు జిల్లాలో 1, ప్రకాశం జిల్లాలో 2 ఉన్నాయి. ఈ ఇండస్ట్రియల్ క్లస్టర్లను పొరుగు రాష్ట్రాల్లోని ప్రధాన రాష్ట్రాలకు కనెక్ట్ చేసేలా ప్లాన్ చేస్తోంది. రాష్ట్రంలో ఈ మూడు ఇండస్ట్రియల్ కారిడార్ల వెంట దాదాపు 74,583 ఎకరాల ముంపు భూముల్ని గుర్తించి వాటిలో 27వేల ఎకరాలను సేకరించారు. తీర ప్రాంతం వెంట దాదాపు 56,608 ఎకరాలు అందుబాటులో ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది.. ఇప్పటికే 36వేల434 ఎకరాలను సేకరించింది. ముంపు ప్రాంతాల్లో 15.. తీర ప్రాంతం వెంట మరో 15 క్లస్టర్లు ప్లాన్



చేసినట్లు సమాచారం. ఈ భూముల్ని ఇండస్ట్రియల్ క్లస్టర్ల కోసం ఉపయోగించుకోవాలని భావిస్తున్నారు. ప్రధానంగా మారిటైంకు సంబంధించిన పరిశ్రమల్ని ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఈ క్లస్టర్ల ఏర్పాటుపై ప్రతిపాదనల్ని కేంద్రానికి పంపారు.. కేంద్రం అవసరమైన నిధులు కేటాయించనుండగా.. కొంత వాటాను ఏపీ ప్రభుత్వం భరించాల్సి ఉంటుంది.

## నారీ శక్తి వందన్ బిల్లుకు అందరూ మద్దతివ్వాలి

-మొదటిపేజీ తరువాయి

అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుకు ముఖ్యమంత్రి లేఖలు రాశారు.

### 'నారీ శక్తి వందన్ అధినియం'

మహిళలకు పార్లమెంట్, విధాన సభల్లో మూడో వంతు రిజర్వేషన్లు కల్పించాలనే ప్రధాని మోదీ సంకల్పాన్ని బలపరుద్దామని సీఎం విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ల సవరణ బిల్లు ప్రవేశపెట్టే ఈ నెల 16వ తేదీ భారత ప్రజాస్వామ్యంలో చారిత్రక ఘట్టమని లేఖలో పేర్కొన్నారు. 'నారీ శక్తి వందన్ అధినియం' మహిళా సాధికారతతో పాటు దేశ ఉన్నతికి దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. భరతమాతను పూజించే దేశంగా నారీ శక్తికి వందనం పలుకుదామని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.

### 'మహిళా రిజర్వేషన్లపై అంతా ఒకే స్వరం వినిపించాలి'

ఎక్కడ మహిళలను గౌరవిస్తారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని భారతీయ ధర్మం చెబుతోందన్న సీఎం దీనికి నిదర్శనమే 'నారీ శక్తి వందన్ అధినియం' అన్నారు. చట్టసభల్లో ఆడబిడ్డలకు 33 శాతం రిజర్వేషన్లు 2029 నుంచే అమల్లోకి వచ్చేలా చట్ట సవరణకు కేంద్రం సంకల్పించిందని వివరించారు. మహిళా రిజర్వేషన్లపై అంతా ఒకే స్వరం వినిపించాలని ఆడబిడ్డల తరఫున బాధ్యతతో లేఖ రాస్తున్నట్లు సీఎం తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు, పార్లమెంట్ సభ్యులు ఏకగ్రీవంగా బిల్లుకు మద్దతు పలకాల్సిన అవసరం ఉందన్నారు. మన ఇంటి ఆడబిడ్డలను, మన దేశ మహిళలను గౌరవించుకునే ఈ అవకాశాన్ని మనందరం అదృష్టంగా భావిద్దామన్నారు. ఈ పవిత్ర ఘట్టంలో భాగస్వామ్యమయ్యే సందర్భాన్ని ఎవరూ వదులుకోవద్దని పిలుపునిచ్చారు.

చారిత్రాత్మక నిర్ణయం: భరతమాతను పూజించే దేశంగా నారీ శక్తికి వందనం పలికే గొప్ప క్షణాలకు 140 కోట్ల మంది భారతీయులు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ చట్టం రాజకీయాలకు అతీతం ఇది దేశ గౌరవానికి చెందిన విషయమని తెలిపారు. ప్రతీ పార్టీ, ప్రతీ ఎంపీ ఈ చారిత్రాత్మక నిర్ణయంలో తమ ముద్ర వేయాలని ఆకాంక్షించారు.

## ఈ ఏడాది వర్షాలు తక్కువే!

-మొదటిపేజీ తరువాయి

అంచనా 1971-2020 మధ్య కాలంలో దేశ సగటు వర్షపాతం 87 సెం.మీ.గా ఉంది. ఈ ఏడాది వర్షపాతం ఇందులో 90 నుంచి 95 శాతం మధ్య (సాధారణం కంటే తక్కువ) నమోదయ్యే అవకాశం ఎక్కువగా ఉందని ×వీణ అంచనా వేసింది. ప్రస్తుతం పసిఫిక్ మహాసముద్రంలో బలహీన ఎల్?నినో పరిస్థితులు తటస్థ స్థితికి మారుతున్నాయని అయితే రుతుపవన కాలంలో ఎల్?నినో పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇది సాధారణంగా వర్షాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. హిందూ మహాసముద్రంలో ప్రస్తుతం తటస్థ పరిస్థితులు ఉన్నప్పటికీ, సీజన్ ముగిసే సమయానికి 'పాజిటివ్ ఐఓడీ' ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ మోడల్స్ సూచిస్తున్నాయి.

దేశంలోని మెజారిటీ ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నప్పటికీ, ఈశాన్య, వాయువ్య ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ వెల్లడించింది. నైరుతి రుతుపవనాల గమనానికి సంబంధించి మరిన్ని ఖచ్చితమైన వివరాలతో కూడిన రెండో విడత అంచనాలను మే చివరి వారంలో విడుదల చేస్తామని వాతావరణ శాఖ తెలిపింది. అప్పుడు ప్రాంతాల వారీగా వర్షపాత వివరాలను వెల్లడించనున్నారు. రారెత్తిస్తున్న ఎండలు, వడగాడ్పులు: ఇదిలా ఉండగా రాష్ట్రంలో రోజురోజుకీ ఎండలు, వడగాడ్పులు రారెత్తిస్తున్నాయి. ఉదయం 10 గంటలు దాటిందంటే ప్రజల ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు భయపడతున్నారు. ఎండ తీవ్రత, వడగాల్పులు, ఉక్కపోత పట్ల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. వడగాడ్పుల తరుణంలో ఎండలో బయటకు వెళ్లేప్పుడు తలకి టోపి పెట్టుకోవాలని, తెలుపురంగు కాటన్ వస్త్రాలను ధరించాలని అధికారులు చెప్తున్నారు. కళ్ల రక్షణ కోసం సన్ గ్లాసెస్ ఉపయోగించాలని, చెవుల్లోకి వేడిగాలి వెళ్లకుండా జాగ్రత్త పడాలని, గుండె సంబంధిత వ్యాధులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగరాదని అంటున్నారు. నిమ్మకాయ నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని సూచిస్తున్నారు.

## 45 లక్షల మందికి క్వాంటం.. ఏఐ నైపుణ్యాల్లో శిక్షణ



-మొదటిపేజీ తరువాయి

మాట్లాడుతూ..'ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత మొట్టమొదటి క్వాంటం రిఫరెన్సు ఫెసిలిటీని ప్రారంభించటం సంతోషంగా ఉంది. ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 1ఎస్ ఓపెన్ యాక్సెస్ క్వాంటం ఫెసిలీటీ, మేథాటవర్స్‌లో 1 క్యూ పేరిట మరో క్వాంటం సిస్టం ఏర్పాటు చేశారు. ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విద్యార్థులు, ప్రజలకు శుభాకాంక్షలు తెలియ చేస్తున్నాను. క్వాంటం సైన్స్ వంద ఏళ్లు పూర్తైన సందర్భంగా ప్రపంచ క్వాంటం దినోత్సవం రోజున దీన్ని సాకారం చేసుకుని చరిత్ర సష్టించాం. విజ్ఞానమే సామాజిక ప్రగతికి చిహ్నం అని చెప్పిన అంబేద్కర్ గారి జయంతిని పురస్కరించుకుని అమరావతిలో క్వాంటం కంప్యూటర్ రిఫరెన్స్ ఫెసిలిటీని ప్రారంభించుకున్నాం. క్వాంటం టెక్నాలజీని పరిశోధకులకు, కంపెనీలకు, విద్యార్థులకు అందుబాటులో ఉంచేలా ఈ టెస్ట్ బెడ్‌లను ఏర్పాటు చేయటంపై అందరికీ అభినందనలు. భారత తొలి ఓపెన్--యాక్సెస్ క్వాంటం ఫెసిలిటీలతో పాటు అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు ప్రోత్సహిస్తోన్న ప్రధాని మోదీకి ధన్యవాదాలు. ఏక్యూవీ ని వేగంగా పూర్తి చేయటంలో సహకరిస్తున్న కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, కార్యదర్శి అభయ్ కరాండికర్‌కు ధన్యవాదాలు. అమరావతిలో ప్రారంభమైన 1ఎస్ ,1 క్యూ క్వాంటం హార్డ్‌వేర్ టెస్ట్‌బెడ్స్ క్వాంటం ఉపకరణాలను పరీక్షించడానికి, సర్టిఫై చేయడానికి కీలకం. దేశంలోని తొలి క్వాంటం కంప్యూటర్లకు ఆంధ్రప్రదేశ్ వేదిక అయినందుకు గర్విస్తున్నాను. ఐటీ రంగంలో కీలక పాత్ర పోషించిన తెలుగు గడ్డ ఇప్పుడు క్వాంటం టెక్నాలజీకి వేదికగా మారటం సంతోషదాయకం" అని ముఖ్యమంత్రి అన్నారు.

## కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు

-మొదటిపేజీ తరువాయి

ప్రధానంగా నిడదవోలు నియోజకవర్గంలో పంచాయతీరాజ్, గ్రామీణ అభివద్ధి శాఖల ద్వారా జరుగుతున్న అభివద్ధి వివరాలపై సమీక్షించారన్నారు..అదే విధంగా గోదావరి పుష్కరాల నిర్వహణపై దిశానిర్దేశం చేసినట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. 12 ఏళ్లకు ఒకసారి వచ్చే ఈ మహా ఉత్సవానికి సుమారు 10 కోట్ల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని అంచనా వేశామని, భక్తుల సౌకర్యాలకు, భద్రతకు పెద్దపీట వేయాలని భావించినట్లు వెల్లడించారు. రాజమహేంద్రవరంతో పాటు గోదావరి పరివాహక ప్రాంతాల్లోని ఘాట్ల ఆధునీకరణ పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. భక్తుల కోసం ప్రత్యేక వసతులు, మంచినీరు, పారిశుద్ధ్యం మరియు విశ్రాంతి గదుల ఏర్పాటుపై ప్రత్యేక దష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. కోట్లాదిగా తరలివచ్చే భక్తుల భద్రతకు పెద్దపీట వేయాలని, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర కార్యాచరణను సిద్ధం చేయాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారని వివరించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి భక్తుల రద్దీని క్రమబద్ధీకరించనున్నట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. అదేవిధంగా నిడదవోలు నియోజకవర్గంలో గ్రామీణ అభివద్ధి, పంచాయితీ రాజ్ శాఖ ద్వారా పలు పనులు చేపట్టినట్లు, వాటి పురోగతిని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు వివరించినట్లు మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ క్రమంలో నిడదవోలు అభివద్ధికి సహకరిస్తున్నందుకు డిప్యూటీ సీఎం కి మంత్రి దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు.

సీమ వార్త
తెలుగు దినపత్రిక

## ఎమ్మార్పీఎస్ నాయకుల ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**లేపాక్షి సీమ వార్త ఏప్రిల్ 14:**



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఎమ్మార్పీఎస్ నాయకులు లేపాక్షి మండల కేంద్రంలో కాలనీ, లేపాక్షి గ్రామ ప్రజల నేతృత్వంలో అంగరంగ వైభవంగా జయంతి వేడుకలు జరిపారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి పురస్కరిం చుకొని ఆయన విగ్రహానికి పుష్పాం జలి ఘటించారు. అంబేద్కర్ ఆశయా లను కొనసాగిం చాలని నినాదాలు చేశారు.భారతదేశానికి ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని అందించిన ఘనత మహానుభావుడు అంబేద్కర్ కి దక్కు తుందనికొనియాడారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి తాసిల్దార్ సౌజన్య లక్ష్మి, ఎంపీడీఓ శ్రీనివా సులు, ఎస్సై నరేంద్ర, లేపాక్షి మాజీ సర్పంచ్ ఆది నారాయణ, ఎమ్మార్పియస్ నాయకులు పుల మతి నారాయణ, అంగడి అంజి, వి. నరసింహులు, సాక్షర భారత్ సూపర్వైజర్లు వరప్రసాద్, ప్రభాకర్, ఎం. నరసింహ మూర్తి, ఎం. శివ, ఎస్. రాజశేఖర్, నాయనపల్లి నర సప్ప, మద్దిపి అశ్వర్థ, యువత పాల్గొన్నారు.

## బాబా సాహేబ్ అంబేద్కర్ జయంతి.

**పెనుకొండ ఏప్రిల్ 14 సీమ వార్త.**



పట్టణంలోని అంబేద్కర్ కూడిలిలో అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం వైఎస్ఆర్సిపి నాయకులు ఘన నివాళి అర్పించారు .ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కన్వీనర్ బోయ నర్సింహులు, కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి ,మాజీ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సల్ల సూర్యప్రకాశ్ రెడ్డి, కృష్ణారెడ్డి,బోయ బాబు, యాసిన్, సద్దాం, చెన్నకేశవులు, ఇస్లాపురం ఆంజనేయులు, ముత్యాలప్ప తదితర నాయకులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి.



**పెనుకొండ ఏఫ్రిల్ 14 సీమవార్త.**

భారత రాజ్యాంగ నిర్మాత,స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రి, స్వాతంత్ర్యోద్యమ నాయకుడు డా.బీఆర్ అంబేద్కర్ 136 వ జయంతి సందర్భంగా మంగళవారం పట్టణంలో హిందూపురం పార్లమెంటు సభ్యుడు బీకే పార్థసారథి తనయుడు సాయికళ్యాణ్,సత్యసాయి జిల్లా ఎస్సీమోర్చ నాయకుడు గోపీనాథ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంటరానితనం వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసి అస్తిత్వ ఉద్యమాలకు దశ దిశలను చూపిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అన్నారు. బాల్యంలోనే అడుగడుగున బాధలకు అవమానాలను భరించి బీదరికం ఎదుర్కొంటూ స్వయంకృషితో స్వీయ ప్రతిభతో స్వాతంత్ర భారతదేశంలో కేంద్ర మంత్రి పదవిని అలంకరించిన మహా మహోన్నత వ్యక్తన్నారు.కావున ప్రతి కులమతాలకతీతంగా అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు నడవాలన్నారు.కార్యక్రమంలోబీజేపీ మండల కన్వీనర్ మమత, గోరంట్ల టిడిపి నాయకులు నరసింహప్ప ,పెద్దన్న,మూర్తి ,హనుమంతుయాదవ్, ముత్యాలమ్మ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాము...

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి**

**గాండ్లపెంట, ఏప్రిల్ 14 సీమవార్త....**



అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న తెదేపా నాయకులు.

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని తెదేపా మండల కన్వీనర్ ప్రసాద్, ఎంపీపీ సోమశేఖర్ రెడ్డిలు పిలుపునిచ్చారు.
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జన్మదిన వేడుకలను మంగళవారం తెదేపా నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ముందుగా నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ వర్గాలతో పాటు, బడుగు బలహీన వర్గాల కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో కృషి చేశాడని కొనియాడారు. ముఖ్యంగా భారత రాజ్యాంగాన్ని రచించిన ఒక మహా వ్యక్తిగా నాయకులు అభివర్ణించారు. ఆనాడు రాజ్యాంగంలో పొందుపరిచిన ఆశయాలు నేటికీ కొనసాగుతున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ శివప్ప నాయుడు, మాజీ ఎంపీపీ గంగరాజు,ప్రధాన కార్యదర్శి ఆసిఫ్, నాయకులు సిద్దారెడ్డి, కృష్ణ నాయక్, దాసి రెడ్డి, అక్రం భాష, సికిందర్, డీలర్ బాబు, బాబ్జాన్ , లక్ష్మీ నర్సారెడ్డి,రియాజ్, పవన్ ,రవి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి.



**పెనుకొండ ఏఫ్రిల్ 14 సీమవార్త.**

పట్టణంలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు.ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు గౌరమ్మ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ దూరదృష్టి గల నాయకుడని, ప్రముఖ న్యాయనిపుణుడని, భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి అని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి మరియు సామాజిక న్యాయం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, మరియు సౌభ్రాతృత్వం యొక్క ఆదర్శాలను భవిష్యత్ తరాలకు అందించిన భారతరత్న అవార్డు గ్రహీత భారత మాత ముద్దుబిడ్డ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ కొనియాడారు. కార్యక్రమంలో సత్య సాయి జిల్లా సహాధ్యక్షురాలు గౌరమ్మ సీనియర్ నాయకులు ఎం సుధాకర్, నారాయణస్వామి,జి.రమేష్, రవీంద్రనాథ్, గోవిందప్ప, నరసింహులు, హనుమంతు నాయక్, ఎం సి నారాయణ, రామన్న, రామాంజనేయులు, గంగప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 136 వ జయంతి వేడుకలు

**-- అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం .. జేజే ఆర్ యూత్**






**సోమందేపల్లి ఏప్రిల్ 14 సీమ వార్త**

భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 136 వ జయంతిని జేజేఆర్, దండోరా నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ సర్కిల్ లో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో జేజేఆర్ యూత్, దండోరా నాయకులు అంబేద్కర్ నినాదాలతో పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు. అనంతరం అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ ఐ సుధాకర్ యాదవ్ చేత కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు చాలా గొప్పవని,ఈ రోజున ఆనందంగా ఉన్నామంటే అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాగా చదివి జీవితంలో స్థిరపడాలని చదువే మనకు భవిత అని తెలిపారు. దండోరా నాయకులు ప్రజలకు అతిథులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో క్రిష్టప్ప ఎంపీటీసీ, సూరి ఎంఆర్పీఎస్, క్రిష్టప్ప టీచర్, నరసన్న వెలుగు సీసీ, కాలయ్య టీచర్, బ్యాంకు అంజి, నరసింహులు బ్యాంకు, రామాంజినేయులు జనసేన, వరలక్ష్మి జనసేన, కోమల్, సంతోష్, విగ్నేష్, సాయి ఎంబిబిఎస్, శరత్, శివ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు

**మడకశిర ఏప్రిల్ 14 సీమ వార్త**



పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్లోని అంబేద్కర్ విగ్రహానికి బిజెపి రాష్ట్ర నాయకులు సింగల్ విండో డైరెక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో భారత ముద్దుబిడ్డ రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు సింగల్ విండో డైరెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశంలో లేని సవిధాన భారత రాజ్యాంగం ఒక్క భారత దేశంలో మాత్రమే ఉందని అలాంటి భారతదేశంలో మనందరం జన్మించడం అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ చిన్ని సి.ఎల్ లెంకప్ప నాగభూషణం లాయర్
మెలవాయి నరాయనప్ప. పట్టణ ఉపాధ్యక్షులు భానుదాస్ మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు మఠం లక్ష్మీనారాయణతిప్పన్నా చిపులేటి నారాయణ. . పెన్నప్ప. తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి......

**నంబులపూలకుంట:ఏప్రిల్ 14 (సీమవార్త):**



మండల తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారము ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు తహసిల్దార్ దేవేంద్ర నాయక్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు సిబ్బంది డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో సామాజిక న్యాయం స్థాపనలో ఆయన చేసిన విశిష్ట సేవలను కొనియాడారు. ఆయన భారత రాజ్యాంగ నిర్మాణంలో చేసిన విశిష్ట సేవలను, సమాజంలో సమానత్వం, న్యాయం మరియు హక్కుల కోసం చేసిన కృషిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నంబులపులకుంట మండలం వెలిచెలమల రాజ కాలనీ మరియు గుటిబైలు రాజ కాలనీ కొరకు శ్మశానవాటిక ఏర్పాటు నిమిత్తం సర్వే నెం. 558 విస్తీర్ణం 1.00 ఎకరం మరియు సర్వే నెం. 119 విస్తీర్ణం 1.00 ఎకరం భూమిని కేటాయిస్తూ, సదరు భూమిని గ్రామ పంచాయతీ వారికి అప్పగించడం చేయబడినది. అధికారులు మరియు సిబ్బంది ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలను అనుసరిస్తూ ప్రజలకు న్యాయం చేయడానికి కట్టుబడి పనిచేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**– అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించిన తెదేపా నాయకులు**



**ధర్మవరం రూరల్ ఏప్రిల్ 14 సీమవార్త :**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమాన్ని ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ధర్మవరం పట్టణం కళాజ్యోతి సర్కిల్లో గల అంబేద్కర్ విగ్రహానికి తెలుగుదేశంపార్టీ నాయకులు పెద్ద ఎత్తున పూలమాలలతో ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా తెలుగుదేశంపార్టీ నాయకులు మాట్లాడుతూ,ఈ దేశానికి అత్యున్నత రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతో ఎంతోమంది ఈరోజు అత్యున్నత పదవులు అధిరోహించారని అంబేద్కర్ గారు ఈ దేశానికి చేసిన సేవలు అనిర్వచనీయమని తెదేపా నాయకులు అంబేద్కర్ గారి సేవలను కొనియాడారు .ఈ సందర్భంగా పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ 135 వ జయంతి సందర్బంగా కలశం జ్యోతులు మోసిన గ్రామస్తులు



**మడకశిర ఏప్రిల్ 14 సీమ వార్త**

మండల పరిధిలోని గౌడనహళ్ళి పంచాయితీ జమ్మానిపల్లి గ్రామం లో అంబేద్కర్ 135 వ జయంతి సందర్బంగా అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి కళాశాలు జ్యోతులు దళిత ఎస్సీ కాలనీ వాసులు ఉత్సాహం గా మోశారు. తరువాత కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు అంబేద్కర్ యువజన సంఘం సేవా సమితి వారు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్.

**పెనుకొండ ఏఫ్రిల్ 14 సీమవార్త.**




బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని ఏపీటీఎఫ్ నాయకులు పేర్కొన్నారు మంగళవారం పట్టణంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ కుమార్, జిల్లా అధ్యక్షులు కోడూరు శ్రీనివాసులు మాట్లాడుతూ ,బడుగు,బలహీన వర్గాలకు రాజ్యాంగం అనే వజ్రాయుధాన్ని అందించి వారి అభివృద్ధికి,భవిష్యత్తుకు పూలబాట వేశారని,ఆయన అడుగుజాడల్లో నడవాలని,దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలన్నారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్ర, రొద్దం మండల అధ్యక్షుడు ఆంజనేయులు,ప్రధాన కార్యదర్శి చంద్ర మౌళి,కృష్ణా నాయక్,పెనుకొండ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు గోపాల్,వెంకటరమణ నాయక్, రంగేష్ కుమార్,రామాంజనేయులు,రఘునాథ, సంజీవ్,,ప్రభాకర్,ఓబులేసు,గంగప్ప, వెంకటేష్, గిరి ప్రసాద్,రమేష్ బాబు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్లస్టర్ కన్వీనర్ మురళి బాబు ను పరామర్శించిన ఆమిదాల గొంది కూటమి నాయకులు

**మడకశిర ఏప్రిల్ 14 సీమ వార్త**



మండల పరిధిలోని గౌడనహళ్లి పంచాయితీ మడకశిర క్లస్టర్ కన్వీనర్ మురళి బాబు ద్విచక్రవాహనం మీద వెళ్తూ గాయపడి ఎడమ చేతి ఖండరాలకు దెబ్బ తగిలి జమ్మానిపల్లి గ్రామం లో బెడ్ రెస్ట్ తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకున్న ఆమిదాల గొంది పంచాయితీ కూటమి నాయకులు
మడకశిర క్లస్టర్ కన్వీనర్ కోట్ల రంగేగౌడ, యూనిట్ ఇంచార్జ్ రామచంద్ర ,డీలర్ ముత్యాలప్ప, గ్రామ కో కన్వీనర్ గంగాధర్ తదితరులు మురళి బావను పరామర్శించి త్వరగా కోలుకోవాలని తెలియజేయడం జరిగింది.

## వైసీపీ పార్టీ నుంచి టిడిపిలోకి భారీగా చేరికలు

**మడకశిర ఏప్రిల్ 14 సీమ వార్త.**



పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మంగళ వారం వారం అమరాపురం మండలం కె శివరం పంచాయతీకి చెందిన వైసిపి నాయకులు ముద్దన్న ఎం తిమ్మన్న , వీరభద్రప్ప , ముద్దిరప్ప ,హర్షవర్ధన్, చంద్రప్ప , పాలన్న , ఉమేష్ , వీరితోపాటు 20 కుటుంబాలు ,టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. తెలుగుదేశం పార్టీలో చేరిన వారికి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పసుపు కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రవకలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ మండల కన్వీనర్లు నాగరాజు, నాగరాజు,క్లస్టర్ ఇన్చార్జి ప్రధాన కార్యదర్శి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881